ఉపాధ్యాయురాలిపై అభ్యంతరకర వీడియో వైరల్

వెంగళరావునగర్, ఏప్రిల్ 8: ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై అభ్యంతరకరమైన వీడియోను ఇద్దరు వ్యక్తులు వైరల్ చేశారు. బాధితురాలు ఎస్ ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట్‌కు చెందిన వర్షిణి టీవి నిర్వాహకుడు నరేందర్, చిలుకా గంగాధర్‌లు ఎస్ ఆర్‌నగర్‌లో నివాసం ఉండే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు(43)పై అభ్యంతరక వీడియో తయారు చేసి వైరల్ చేయసాగా రు. పాతికేళ్ల క్రితం గంగాధర్ ఆమెని ఇబ్బంది పెట్టడంతో గతంలో రామాయంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001లో ఉపాధ్యాయురాలికి పెండ్లి అయిన తర్వాత కూడా ఇబ్బందులు పెట్టడంతో ఆమె అప్పట్లో అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసు మెదక్ కోర్టులో ఉండగా పెద్దల సమక్షంలో రాజీ కుదిరింది. దాంతో ఆమె ఆ కేసు ఉపసంహరించుకుంది. కాగా మళ్లీ ఉపాధ్యాయురాలిపై అభ్యంతరక రమైన వీడియో వైరల్ చేసి వేధింపులకు పాల్పడు తుండటంతో ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: సంహిత స్టీల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యాజమాని వంగరి వెంకటేశ్వర్లు 10-28-187/1, శ్రీ చక్రి విద్యా నికేతన్ దగ్గర, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్ - 500062. **యజమాని: వంగరి వెంకటేశ్వర్లు,** 10-28-187/1, శ్రీ చక్రి విద్యా నికేతన్ దగ్గర, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్ - 500062. **హామీదారు: శ్రీ జి.విజయ్ శ్రీనాథ్,** ఇం.నం. 1-9-112/1/A, సౌత్ కమలా నగర్, ECIL పోస్ట్, హైదరాబాద్-500062. **హామీదారు-కమ్-తనఖాదారు: శ్రీమతి వంగరి నవనీత,** 1-10-28/199/22/8 & 9, సుభోదయ కాలనీ కాప్రా సర్కిల్, హైదరాబాద్.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31-03-2025 నాటికి రూ. 1,26,44,339.20 పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: శ్రీమతి వంగరి నవనీతకు చెందిన, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ECIL, కాప్రా సర్కిల్ GHMC సుభోదయ కాలనీ వద్దగల 400 చ.గజాల విస్తీర్ణం ప్లాట్ నం. 8 మరియు 9లో ఇం.నం. 1-10-28/199/22/8 & 9 వద్ద భవనం మరియు భూమి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** పరమేశ్వర్ రెడ్డి ఇల్లు, **దక్షిణం:** లక్ష్మణ్ ఇల్లు, **తూర్పు:** విజయ ఇల్లు, **పడమర:** రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,27,00,000/- బయానా: రూ. 13,00,000/- బిడ్ పెంపుదల: రూ.1,27,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 25.04.2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్: https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** యొక్క హోం పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.baanknet@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3**RT,** 1వ అంతస్తు మెయిన్ రోడ్డు ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ. మొబైల్ నం. 9987321173, 9885599551.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

గమనిక: అమ్మకం SA/10/2025 DRT-II, HYD, ఫైలింగ్ తేది: 06.01.2025, ఏదేని సెక్యూరిటైజేషన్ అప్లికేషన్ (SA) ఫలితానికి లోబడి ఉంటుంది, కేస్ స్టేటస్ పెండింగ్‌లో ఉన్నది.

తేది: 04-04-2025 ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ



రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

రక్తదానం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 8: మల్కాజిగి శాసన సభ్యులు, అరుంధతి వైద్యశాల వ్యవస్థాపకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, మంగళవారం తన అరుంధతి హాస్పటల్ లో స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని కాపాడి సమాజ సేవ చేసిన వారం అవుతామని, రక్త దానం మహా దానమని తెలిపారు.

ప్రభుత్వ స్థలంపై కన్నేశాడు

రూ.12 కోట్ల విలువైన స్థలం కబ్జా
వ్యాపారిపై కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 8: నగరం నడిబొడ్డు ఉన్న సుమారు 300 గజాల ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా ఆక్రమించిన వ్యాపారితో పాటు మరో వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేట మండలం సర్వే నెంబర్ 403/పీలోకి వచ్చే బంజారాహిల్స్ రోడ్ నెం 2లో టీఎస్ నెంబర్ 1పి, బ్లాక్ హెచ్, వార్డు 9లో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలానికి వెనకాల జూబ్లీహిల్స్ రోడ్ నెం 8లోని సత్వా ఎన్‌క్లేవ్‌లో జీహెచ్‌ఎంసీ ట్రీ పార్కును అనుకుని గుంటి శ్రీధర్‌రావు అనే వ్యాపారి ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా తన ప్లాటును ఆనుకుని ఉన్న ఖాళీ ప్రభుత్వస్థలంపై కన్నేసిన శ్రీధర్‌రావు గత కొన్నిరోజులుగా బండరాళ్లను తొలగించి చదును చేశారు. భవన నిర్మాణసామగ్రిని తెచ్చి అక్కడ వేయడంతో పాటు ఏకంగా భారీ షెడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ స్థలంలో ఆక్రమణలను తొలగించాలంటూ రెవెన్యూ సిబ్బంది హెచ్చరికలు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో పాటు తనకు అనేకమంది రాజకీయ ప్రముఖులతో పరిచయాలు ఉన్నాయని, నా జోలికి వస్తే మీరు ఇబ్బందులు పడతారంటూ దబాయిస్తున్నాడు.ఈ క్రమంలో సోమవారంరాత్రి ప్రభుత్వ స్థలంలో హిటాచీ యంత్రంతో పనులు చేస్తుండడంతో సమాచారం అందుకున్న సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరామ్, షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డి అక్కడకు చేరుకుని ఆ స్థలంలో వెలిసిన ఆక్రమణలను తొలగించి నిర్మాణ సామగ్రిని సీజ్ చేశారు. ప్రభు త్వ స్థలంలో పనులు చేస్తున్న హిటాచీ యంత్రాన్ని సీజ్ చేశారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేయ గా 288 గజాలుగా తేలింది. ఈ స్థలం మార్కెట్ విలువ సుమారు రూ.12కోట్లు ఉండవచ్చని అధికా రులు తెలిపారు. గత కొంతకాలంగా ప్రభు త్వ స్థలం ఆక్రమణకు యత్నిస్తున్నట్లు గుర్తించి హెచ్చ రించినా పట్టించుకోకపోవడంతో వ్యాపారి గుంటి శ్రీధర్‌రావుతో పాటు కాంట్రాక్టర్ నర్సింగ్‌రావుపై కేసు నమోదు చేయాలని తహసీల్దార్ అనితారెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఉద్యోగి

అబ్దుల్ రెహమాన్

అబిడ్స్, ఏప్రిల్ 8 ఇంట్లో విద్యుత్ మీటర్‌లో అవకతవకలకు పాల్పడ్డావంటూ విద్యుత్ వినియోగదారుడిని బెదిరించి 20,000 రూపాయలను వసూలు చేయడానికి ప్రయత్నించిన ఓ విద్యుత్ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్ జిల్రాలో నివసించే ఉమర్ ఇంట్లో విద్యుత్ మీటర్‌కు తీగలు మార్చాడు. దీనిని గమనించిన మంగల్ హాట్ సబ్ స్టేషన్ కు చెందిన అబ్దుల్ రెహమాన్ అనే ఆర్టిజన్ మీటర్లో అవకతవకలకు పాల్పడ్డావని బెదిరించాడు. తనకు 20 వేల రూపాయలు ఇస్తే మీటర్‌ను సరి చేస్తానని ఓమర్‌కు చెప్పాడు. దీంతో మంగళవారం సాయం త్రం ఉమర్ 20వేలను అబ్దుల్ రెహమాన్‌కు ఇస్తుం డగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం మంగల్‌హాట్ సబ్‌స్టేషన్‌లో విచారణ చేపట్టారు. లంచాలు అడిగితే ఫిర్యాదు చేయాలని డీఎస్పీ గంగసాని శ్రీధర్ చెప్పారు.

ట్రాఫిక్ సిబ్బందిని ఢీ కొట్టిన లారీ

కానిస్టేబుల్ మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మియాపూర్ ఏప్రిల్ 8 ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బందిని ఓ లారీ ఢీ కొట్టిన సంఘటనలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ తెలిపిన వివ రాల ప్రకారం.. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబు ళ్ళు సింహాచలం , రాజవర్ధన్ , సికిందర్లు సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 600 వద్ద నో ఎంట్రీ వాహనాల నియంత్రణ నిమిత్తం విధులు నిర్వహిస్తున్నారు.అదే సమయంలో లారీ మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ విధుల నిమిత్తం ఏర్పాటు చేసుకున్న సిబ్బంది గొడుగును ఢీ కొట్టింది . దీంతో ఆ గొడుగు సిబ్బందిపై పడటంతో సింహాచలంకు , రాజవర్ధన్ కు తీవ్రగాయాలయ్యాయి. క్షత గాత్రులను వైద్యం నిమిత్తం మదీనాగూడలోని శ్రీకర హాస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందినట్లు ట్రాఫిక్ సిఐ తెలిపారు. మిగిలిన ఇద్దరూ గాయాలతో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు సదాశివపేటకు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఇద్దరిని బలి తీసుకున్న ఈత సరదా

మృతి చెందిన కృష్ణ, యశ్వత్

శామీర్ పేట, ఏప్రిల్ 8 : ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు కాల్వ వద్ద ఈ ఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ కు చెందిన పదిమంది స్నేహితులు జిప్టోలో డెలివరీ బాయ్స్ గా పనిచేస్తున్నారు. మంగళవారం శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయం వద్ద దావత్ చేసుకుందామని వచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం శామీర్‌పేట చెరువు కాలువ వద్ద వంట వండుకొని విందు ఆరగించారు. అనంతరం కృష్ణ(34), యశ్వంత్(24), ప్రవీణ్ లు సరదాగా ఈత కోసమని కాలువలో దిగారు. కృష్ణ, యశ్వంత్‌లకు ఈతరాకపోవడంతో కొంచెం లోపలికి వెళ్లి నీట మునిగిపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ప్రవీణ్, విష్ణు బయటికి తీసుకురావడానికి ప్రయత్నించారు. యశ్వంత్ దొరికాడు కాని అప్పటికే అతడి మృతి చెందాడు, కాగా కృష్ణ నీటిలో గల్లంతు కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కృష్ణను గజ ఈతగాళ్ల సహాయంతో వెలికితీశారు. కృష్ణకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కృష్ణ ఆంధ్రప్రదేశ్ నుంచి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చారు. యశ్వంత్‌ను నాగర్ కర్నూల్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోకాపేటలో అక్రమ నిర్మాణం కూల్చివేత

ప్రభుత్వంలో వెలిసిన నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

మణికొండ, ఏప్రిల్ 8 :గండిపేట రెవెన్యూ పరిధిలోని కోకాపేట గ్రామ సర్వే నంబర్ 100లో గత కొన్ని రోజులుగా కొంతమంది వ్యక్తులు సర్కారు భూమిని ఆక్రమించి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్థానిక ప్రజల ఫిర్యాదుతో గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం రెవెన్యూ అధికా రులు జేసీబీలతో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. అదే విధంగా సర్వేనెంబర్ 147 లో 60 గజాల పేదల పిల్ల పట్టాలను నకిలీ పత్రాలను తయారు చేసిన కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుండడంతో అధికారులు వా టిని కూడా కూల్చివేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు రెవెన్యూ సిబ్బందితో వాగ్వాదానికి దిగి ఆందోళన చేపట్టారు. సర్కారు భూమిని ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

మహిళ ను కాపాడిన హైడ్రా సిబ్బంది

సిటీబ్యూరో, ఏప్రిల్ 8(నమస్తే తెలంగాణ): హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను హైడ్రా డిఆర్ఎఫ్ బృందం మంగళవారం కాపాడింది. కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీ కాలనీలో నివసి స్తున్న మెర్రీ అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు ఈ సమాచారాన్ని డిఆర్ఎఫ్ సిబ్బందికి తెలపగా వారు తాళ్ల సాయంతో ఆమెను కాపాడారు.

ఆటో డ్రైవర్ దారుణ హత్య

మృతుడు అస్లాం (ఫైల్)

సైదాబాద్, ఏప్రిల్ 8: ఆటో డ్రైవర్ హత్యకు గురైన సంఘటన సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ కోలా సత్యనారాయణ కథనం ప్రకారం... బండ్లగూడకు చెందిన మహమ్మద్ అస్లాం (22) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన సాయంత్రం వరకు అస్లాం తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బండ్లగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ కొనసాగిస్తుండగా సంతోష్ నగర్ డిబిషా దర్గా సమీపంలోని శ్మశాన వాటిక వద్ద రక్తం మడుగులో యువకుడు పడినట్లు సంతోష్ నగర్ పోలీసుల కు సమాచారం అందింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరు కుని హత్యకు గురైన యువకుడిని ఆటో డ్రైవర్ అస్లాంగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలిం చారు. ఈ హత్యకు కారణం ఫైజల్ అనే వ్యక్తి కారణమంటూ మృతుడి తల్లి రెహనా బేగం పోలీసుల కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

కొండా సురేఖ రివిజన్ పిటీషన్ కొట్టివేత

కేసు విచారణ కొనసాగించాలి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ) : కొండా సురేఖకు చుక్కెదురైంది. తనపై ప్రజాప్రతినిధుల కోర్టు తప్పుడు కేసు నమో దు చేశారని జిల్లా కోర్టును ఆశ్రయించింది. సురేఖ పై పరువు నష్టం క్రిమినల్ కేసు నమోదును సవా లు చేస్తూ జిల్లా కోర్టులో దాఖలు చేసిన రివిజన్ పిటీషన్‌ను కొట్టివేస్తూ 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్ మంగళవారం తీర్పు వెల్లడించారు. సురేఖపై నమోదైన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణ కొనసాగించాలని ప్రజాప్రతినిధుల కోర్టు ను ఆదేశించింది. పూర్తి స్థాయి విచారణ చేపడితే గాని ఆమెపై వచ్చిన ఆరోపణలపై స్పష్టత లభించదని తీర్పులో పేర్కొన్నారు. సాక్షాధారాల్ని క్షుణ్ణం గా పరిశీలించిన తర్వాతనే సురేఖపై కేసు నమోదు చేశారని, కేసు నమోదు చేసే అధికారం ప్రజాప్రతి నిధుల కోర్టుకుందని తీర్పు ప్రతిలో వెల్లడించింది. కొండా సురేఖ తరపు న్యాయవాది కోర్టుకు చేసిన వాదనల్నిత్రోసిపుచ్చింది. అక్కినేని నాగార్జున తరపున న్యాయవాది అశోక్‌రెడ్డి వాదనలతో ఏకీభ విస్తూ ఆదేశాలు జారీ చేసింది. సురేఖపై ప్రజాప్రతి నిధుల కోర్టు నమోదు చేసిన కేసు చెల్లదని ఆమె పరపున న్యాయవాది గుర్‌మీత్‌సింగ్ జిల్లా కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు తీర్పును ప్రకటించింది. నా గార్జునతోపాటు యార్లగడ్డ సుప్రియ కోర్టుకిచ్చిన వాంగ్మూలాలను, ప్రముఖ పత్రికల్లో, టీవీ ఛానళ్లలో వచ్చిన కథనాల గురించి విచారణ చేపట్టా ల్సి ఉందని తెలిపింది.

ఇనుప సీకులు గుచ్చుకొని రైల్వే కూలి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 8: విధులు నిర్వహించడానికి రైలు పట్టాల పక్కన వెళుతుండగా ఇనుప సీకులు గుచ్చుకొని ఓ రైల్వే కూలి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సాలోని లచ్చి పేట, మాల్ కంగిరి ప్రాంతానికి చెందిన మోతిలాల్ బాసు కుమారుడు సీబంత్ బాసు(60) వృత్తిరీత్యా రైల్వేలో కూలిగా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం మలక్‌పేట్, దబీర్ పుర రైల్వే స్టేషన్ల మధ్య విధులు నిర్వహించడానికి పట్టాల పక్కన నడుచుకుంటూ వెళుతుండగా ఇనుప సీకులు, కంకర గుచ్చుకొని కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమ్మయ్య తెలిపారు.

లేడీస్ హాస్టళ్ల లో దొంగ

యువతుల ల్యాప్ టాప్ బ్యాగుల చోరీ
మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, ఏప్రిల్ 8 : లేడీస్ హాస్టళ్లలోకి ఓ దొంగోడు జొరబడ్డాడు. అర్ధరాత్రి దాటాక రెండు లేడీస్ హాస్టళ్ళల్లోకి దర్జాగా జొరబడి యువతుల ల్యాప్ టాప్ లతో పాటు విలువైన వస్తువులు చోరీ చేసి వెళ్లడం సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ కు చెందిన సింధు (29) నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ మధురానగర్ లోని శ్రీ సాయి సద్గురు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఐదేళ్ల నుంచి నివాసం ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 3 గంటల సమయంలో ఓ దొంగ లేడీస్ హాస్టల్లోని ఆమె రూమ్‌లోకి ప్రవేశించి, ల్యాప్‌టాప్ బ్యాగును చోరీ చేసి అక్కడి నుంచి ఉడాయించాడు. తెల్లారక చూసుకుంటే తన బ్యాగ్ కనిపించకపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే ఏపీ మంగళగిరికి చెందిన యువతి కె.మనస్వి (24) సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ మధురానగర్ లోని రామి రెడ్డి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో నివాసం ఉంటోంది. సోమవారం రాత్రి హాస్టల్లోని రూమ్ లో మనస్వి గాఢనిద్రలో ఉండగా ఆమె రూమ్ లోకి దొంగ జొరబడి ల్యాప్ టాప్, ఛార్జర్, విలువైన వస్తువుల గల బ్యాగును అపహరించి పరారయ్యాడు. రెండు హాస్టళ్లలో చోరీ చేసి బ్యాగులతో దొంగ ఉడాయించడం అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఓ లేడీస్ హాస్టల్లో వాచ్‌మన్ లేకపోవడం..మరో హాస్టల్లో వాచ్ మన్ ఉన్నా అతను నిద్రపోవడంతో దొంగకు అడ్డంకులు లేకుండా పోయాయని, హాస్టళ్ల నిర్వాహకులు భద్రతను గాలికి వదిలేశారని యువతులు వాపోయారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు వేర్వేరుగా కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ పై కత్తితో దాడి

పరిస్థితి విషమం

ఎల్బీనగర్ జోన్ మన్సూరాబాద్, ఏప్రిల్ 8: అర్ధరాత్రి సమయంలో ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన మహిళ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వినోద్ కుమార్ కథనం ప్రకారం.. బడంగ్‌పేటకు చెందిన వి. లక్ష్మి (40)ని గుర్తుతెలియని ఓ వ్యక్తి ఏదో పని ఉందంటూ సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎల్బీనగర్, దానాపూర్ రోడ్డులోని రిషి కిచెన్ వెను క ప్రాంతంలోకి ఆ మహిళను తీసుకెళ్లాడు. డబ్బుల విషయంలో ఇరువురి మధ్య గొడవ జరగగా, విచక్షణ కోల్పోయిన గుర్తుతెలి యని వ్యక్తి తన వద్ద ఉన్న కత్తితో లక్ష్మి కడుపు, ముఖంపై దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి. ఆమె రక్తపు మడుగులో పడి ఉండగా స్థానికులు గమనించి ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఆ మహిళను మలక్‌పేట్‌లోని కృతిక దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, దాడి జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

అతివేగానికి ఇద్దరు బలి

జీనోమ్ వ్యాలీ వద్ద దుర్ఘటన

శామీర్‌పేట, ఏప్రిల్ 8 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజీవ్ రహదారిపై జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మంగళవారం తెల్లవారు జామున హైదరాబాద్ నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న డీసీఎంను శామీర్ పేట వైపు వెళ